epaper.samayamdaily.net
APTEL/2006/18267
SAMAYAM
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 60 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 12 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## పంచాయతీ తొలి విడత ఎన్నికలలో
# హస్తం హవా



- ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు
- మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం
- రెండో స్థానంలో బీఆర్ఎస్
- నాల్గో స్థానంలో బీజేపీ

1733 | 721 | 133



311

**హైదరాబాద్, డిసెంబర్ 11:** పంచాయతీ తొలి విడత ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటింది. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు.

మిగతా 2 లో





### వేములవాడలో గుండెపోటుతో
## మృతి అభ్యర్థి గెలుపు

**వేములవాడ:** చింతల్ ఠాణా ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన మురళీ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, గురువారం జరిగిన పోలింగ్‌లో ఆయనకు 378 ఓట్లతో గెలుపొందారు. ఎన్నికయిన అభ్యర్థి మృతి చెందడంతో ఎన్నికను తాత్కాలికంగా నిలిపివేశారు. మృతి చెందిన వ్యక్తిని గెలిపించడం సంచలనంగా మారింది.

# నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

### కొన్ని రాష్ట్రాల్లో పొడిగించిన ఎన్నికల సంఘం



5 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ డెడ్‌లైన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, యూపీ, అండమాన్ నికోబార్ కోసం కొత్త షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. ఆయా రాష్ట్రాల అభ్యర్థన నేపథ్యంలో ఆదేశాలు ఇచ్చింది.

4

## వంటింటి సామాన్లతో సిద్ధంగా ఉండండి

సర్‌లో ఓట్లు తొలగిస్తే దాడి చేయండి

మహిళలకు మమతా బెనర్జీ పిలుపు







## రైల్వే శాఖ సంచలన నిర్ణయం

అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

3



4

# ఘోర రోడ్డు ప్రమాదం

## లోయలో పడ్డ ట్రక్కు

22 మంది కార్మికులు దుర్మరణం

చైనా సరిహద్దు వెంట ప్రమాదం

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన



## 17 నుండి రాష్ట్రపతి పర్యటన

శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు

.. వివరాలు 2లో

## పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటా

కబ్జా రుజువు చేస్తే జైలుకెళ్త

కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

.. వివరాలు 3లో



## పురపాలక, పట్టణాభివృద్ధిశాఖలో
# సమగ్ర నీటి నిర్వహణ

### రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు

అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం

గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి

44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ

కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి :** పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ. 9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన

మిగతా 5 లో

## మీరు చేయాల్సిన పనులు నాకే చెబితే ఎలా?

మంత్రులతో సీఎం చంద్రబాబు వ్యాఖ్య

05

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు

ఆయన భాష కూడా సరిగా లేదు

విపక్ష నేత రాహుల్ విమర్శలు



4

ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు.




4

## ఇండిగో బంపర్ ఆఫర్

ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్

కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది.



## కాంగ్రెస్ అగ్రనేతలతో
# సీఎం రేవంత్ భేటీ

### ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ

### మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. ఢిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

## జూబ్లీహిల్స్‌లో అగ్నిప్రమాదం

### మంటల్లో మూడు కార్లు..ఒక ఆటో దగ్ధం



**హైదరాబాద్, డిసెంబర్ 11:** జూబ్లీహిల్స్ రహమత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ మంటల్లో మూడు కార్లు, ఒక ఆటో దగ్ధమయ్యాయి. వీటితో పాటు సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిప్రమాదం ధాటికి మంటలు ఎగసి పడ్డాయి. స్థానికులు ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మరోవైపు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులను సంఘటనా స్థలం నుంచి దూరంగా పంపించివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. గంజాయి మత్తులో ఓ వ్యక్తి చెత్తకు నిప్పు అంటించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని ఇళ్ల వారు ఈ గ్రౌండ్‌లో కార్లు పార్కింగ్ చేస్తుంటారని పోలీసులు తెలిపారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? దురుద్దేశంతో చేశారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. ఘటనా స్థలాన్ని ఎస్ఆర్ నగర్ ఏసీపీ రాఘవేంద్రరావు, బోరబండ ఇన్‌స్పెక్టర్ సురేందర్ పరిశీలించారు.

## 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 :** తత్కాల్ టికెట్ల జారీ విషయంలో ఇటీవల అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతనూ అదే స్థాయిలో చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ౦ఐ౦ఓ౦ఎ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఓ ప్రశ్నకు ఆయన గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.సామాన్యులకు సాధారణ, తత్కాల్ టికెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చేందుకు ఆధార్ బేస్డ్ ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం 322 రైళ్లకు దీన్ని వర్తింపజేశామన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టికెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని చెప్పారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ ట్రైన్ల టికెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.



# తొలివిడతలో కాంగ్రెస్ హవా

### ప్రశాంతంగా తొలి విడత పంచాయతీ ఎన్నికలు

- మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల విజయం
- రెండో స్థానంలో బీఆర్ఎస్
- మూడో స్థానంలో ఇతరులు
- నాల్గో స్థానంలో బీజేపీ




**హైదరాబాద్, డిసెంబర్ 11:** స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు. 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే ప్రక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.

సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు.

పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర

వాహనానికి అడ్డు వచ్చి నాతో గొడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు.

శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు. ఐఐటీ గౌహతిలో థర్డ్ ఇయర్ చదువుతున్న అశ్విత.. ఓటు వేయడానికి ఐఐటీ గౌహతి నుంచి కంది గ్రామానికి వచ్చి ఓటు వేసింది.తొలి విడత పంచాయతీ ఎన్నికలు వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో తన తల్లిని గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్న యువతి పలువురిని ఆకర్షిస్తుంది. మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రస్తుతం ఊపందుకుంది. అనుపురం గ్రామంలో ఎస్సీ మహిళ స్థానానికి ముగ్గురి మధ్యలో తీవ్ర పోటీ ఉంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి బారులు తీరారు. గజ్వేల్ మండలం అక్కారంలో ప్రలోభాల పర్వం.. కారులో తరలిస్తున్న రూ. 2.25 లక్షలు పట్టుకున్న పోలీసులు.. జగదేవ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి డబ్బుగా పోలీసుల అనుమానం.. జనకం పెట్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది.. ఒంటి గంటగంటకు క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.. అన్నారు.

# 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

- శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు



హైదరాబాద్, డిసెంబర్ 11: శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అఠ. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి సందర్శకులు

**హైదరాబాద్, డిసెంబర్ 11:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను గురువారం కూడా పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థులు సందర్శించారు. ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు 'డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్స్ట్ జెన్ టూరిజం' అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

# కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు




● మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి

**బెంగుళూరు, డిసెంబర్ 11:** భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷-లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీ-యులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ-శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

# తొలి విడతలో 90శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

- ప్రజల మద్దతు అనూహ్యంగా ఉంది
- కాంగ్రెస్ ఘన విజయంపై పిసిసి చీఫ్ హర్షం

**హైదరాబాద్,డిసెంబర్11 :** రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాప్రభుత్వం పట్ల ప్రజలు మరోమారు విశ్వాసం ప్రకటించారని అన్నారు. ఇది తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. ఇందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయ పడ్డారు.



పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం- అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

# థాయిలాండ్‌లో లూథ్రా సోదరుల అరెస్ట్

త్వరలోనే భారత్‌కు అప్పగించనున్న అధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** గోవా నైట్‌క్లబ్‌లో ఇటీవల భారీ అగ్ని ప్రమాదం సంభవించి 25 మంది మృతికి కారణమైన.. ఆ క్లబ్ యజమానులు అరెస్ట్ అయ్యారు. ప్రమాదం జరిగిన గంటల వ్యవధిలోనే ఓనర్లు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రా సోదరులు విదేశాలకు తరలివెళ్లారు. పరారీలో ఉన్న వారిని తాజాగా థాయ్‌లాండ్‌లో అక్కడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 6న రాత్రి 'బిర్చ్ బై రోమియో లేన్ క్లబ్'లో ఈ ప్రమాదం జరగ్గా.. కొన్ని గంటలకే నిందితులైన లూథ్రా సోదరులు పరారయ్యారు. డిసెంబర్ 7న తెల్లవారుజామున 5:30 గంటలకు థాయిలాండ్‌లోని పుకెట్ వెళ్లే ఇండిగో ఫ్లైట్ ఎక్కి విదేశాలకు పారిపోయి నట్టు తేలింది. దీంతో గాలింపు చర్యల్లో భాగంగా వారిపై లుక్‌అవుట్ నోటీసులు జారీచేశారు. ఈ నేపథ్యంలో వారి పాస్‌పోర్టు(ఖజీబబనీసబి)లు సస్పెండ్ చేశారు అధికారులు. కాబట్టి వారు చట్టం ప్రకారం ఆ దేశంలో ఉండటానికి అనర్హులు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అరెస్టైన లూథ్రా సోదరులను త్వరలోనే





భారత్‌కు తరలించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం గోవాకు చెందిన పోలీస్ బృందం థాయ్‌లాండ్‌కు వెళ్లనుంది. అంతకముందు.. అరెస్ట్‌కు భయపడి లూథ్రా సోదరులు ఇండియాకు తిరిగి వచ్చేందుకు నిరాకరించారు. ఈ విషయమై ముందస్తు బెయిల్ కోరుతూ ఢిల్లీలోని రోహిణీ కోర్టును కూడా ఆశ్రయించారు. తాము థాయ్‌లాండ్‌కు వెళ్లింది తప్పించుకోవడానికి కాదని, వ్యాపార పనుల నిమిత్తం మాత్రమేనని పేర్కొన్నారు.

# హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు

ఉదయ్ నాగరాజు ఎన్నికపై కేటీఆర్ అభినందనలు

**హైదరాబాద్, డిసెంబర్ 11:** బ్రిటన్ ఎగువ సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్థానాన్ని కొనియాడారు. ఇంగ్లండ్ రాజు చేతుల మీదుగా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నామినేట్ అయినందుకు ఉదయ్ నాగరాజు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. యూకేలో పబ్లిక్ ఆఫీస్ కోసం పోటీ చేయడం దగ్గరి నుంచి మొదలుకొని.. నేడు ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడం వరకు ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త బాధ్యతల్లో మీకు అంతా మంచే జరగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఉదయ్ నాగరాజు స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో హనుమంత రావు-నిర్మలాదేవి దంపతులకు జన్మించారు. ఆయన వరంగల్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. బ్రిటన్‌లోని ప్రముఖ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. ఆయన ఏఐ




ప్రభావాన్ని ముందే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ పేరుతో థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో వక్తగా పేరుపొందారు. ఇక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సభ్యులను ప్రధాని సలహా మేరకు ఇంగ్లండ్ రాజు నామినేట్ చేస్తుంటారు. రాజకీయ పార్టీలు, స్వతంత్ర కమిటీ, ప్రజల నుంచి సైతం నామినేషన్లు వస్తుంటాయి. నైపుణ్యం, అనుభవం, దేశానికి చేసిన సేవ ఆధారంగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి ఎంపిక చేస్తారు. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ పని చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం, తదితర అంశాలపై చర్చించడం వంటి విధులు నిర్వహిస్తుంది.

# ట్రంప్‌కు ప్రధాని ఫోన్

వాణిజ్య సంబంధాలపై చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన తర్వాత.. ట్రంప్‌నకు మోదీ ఫోన్ చేయడంపై సర్వత్రా ఆసక్తి రేపుతోంది. భారత్-అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు, ప్రపంచ పరిణామాలపై ట్రంప్‌తో మోదీ మాట్లాడినట్టు సమాచారం. అలాగే ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై కూడా ఇరు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. వ్యాపారం, సాంకేతికత, రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై సంభాషణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ముగిసిన రోజుల వ్యవధిలోనే మోదీ ట్రంప్‌తో ఫోన్ చేసి మాట్లాడటంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.





# ప్రభాకర్ రావుకు సుప్రీం షాక్

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట లొంగిపోవాలని ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్దార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ



**హైదరాబాద్, డిసెంబర్ 11:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లిలోని ప్రత్యేకకోర్టు గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై ఈ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అనంతరం ఈ కేసు విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీకి నాంపల్లి ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది. కాగా, నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ ప్రచారాన్ని మంత్రి కొండా సురేఖ ఖండించారు. తనకు కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయలేదని స్పష్టం చేశారు.

# కబ్జా రుజువు చేస్తే జైలుకెళ్తా

పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటా

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**హైదరాబాద్, డిసెంబర్ 11:** తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని.. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. తాను కబ్జాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఆ భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలాసార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు కాస్తా ఘాటుగా స్పందించారు. దాంతో ఎమ్మెల్యే కృష్ణారావుపై జాగృతి నేతలతోపాటు అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడతానంటూ కవిత స్పష్టం చేశారు.

# ప్రణబ్ ముఖర్జీకి రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి..



ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సంపాదకీయం

# ఎన్నికల సంస్కరణలపై చిత్తశుద్ధిలేని చర్చ!

పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తము అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుం టున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గురైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాఢ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి. ఇవన్నీ సాధ్యమైతేనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడగలదు.

# లోయలో పడ్డ ట్రక్కు..

- 22 మంది కార్మికులు దుర్మరణం
- చైనా సరిహద్దు వెంట ప్రమాదం
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన





న్యూఢిల్లీ, డిసెంబర్ 11: దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో - చైనా సరిహద్దు వెంబడి ఉన్న హుయులియాంగ్ - చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు. ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు

- ఆయన భాష కూడా సరిగా లేదు
- విపక్ష నేత రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు. బుధవారం సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు. అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్‌షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్‌సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బందిపడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్‌షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# వంటింటి సామాన్లతో సిద్ధంగా ఉండండి

**సర్‌లో ఓట్లు తొలగిస్తే దాడి చేయండి • మహిళలకు మమతా బెనర్జీ పిలుపు**



**కోల్‌కతా, డిసెంబర్ 11:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ మరోమారు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా గురువారం మహిళలను ఉసిగొల్పారు. ఆ సవరణ తర్వాత ఓటరు జాబితాలో పేర్లు తొలగింపునకు గురైతే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారా..? ఎన్నికల సమయంలో దిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి మిమ్మల్ని బెదిరిస్తారు. జాబితాలో మీ పేరు లేకపోతే..మీ వద్ద వంటగదిలో వాడే పరికరాలు ఉన్నాయికదా..! వంటచేసేటప్పుడు వాడే ఆ పరికరాలు మీ బలం. మహిళలు ముందుండి పోరాడుతారు. మగవారు వారివెనక ఉంటారు. మహిళలా లేక భాజపానా..? ఎవరు బలవంతులో చూడాలని అనుకుంటున్నాను. నేను లౌకికవాదాన్నే నమ్ముతాను. ఇక్కడి ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో భాజపా డబ్బు వాడి, వేరే రాష్ట్రాల నుంచి మనుషుల్ని దింపుతుంటుంది. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాశ్ చంద్రబోస్ వంటివారు ఏనాడు ప్రజలను విభజించేలా వ్యవహరించలేదు. మరి మీరంతా ఎవరు..? భారత స్వాతంత్య్రం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారు. ఇప్పుడు భారత పౌరులుగా నిరూపించుకోవాలని కృష్ణానగర్ ప్రాంతంలో నిర్వహించిన ర్యాలీలో దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భాజపా ఎంపీలకు ఇటీవల ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) దిశానిర్దేశర చేశారు. ఆ పక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు.



# ఇండిగో బంపర్ ఆఫర్

**ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3,4, 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ంతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10 వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ఫ్లైట్లలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

# నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

**కొన్ని రాష్ట్రాల్లో పొడిగించిన ఎన్నికల సంఘం**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు గురువారంతో ముగిసింది. తమిళనాడు, గుజరాత్‌లో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ సర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 'సర్' గడువును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రెండో దశ కింద మొత్తం 12 రాష్ట్రాల్లో, యూటీల్లో 'సర్' పక్రియ చేపట్టింది ఈసీ. అందులో భాగంగా డిసెంబర్ 11లోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. గోవా, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లలో ఈ గడువు ముగిసింది. ఈ నాలుగు రాష్ట్రాల ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16 ప్రచురించనున్నట్టు ఈసీ తెలిపింది. 2026లో పశ్చిమ్ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో.. 'సర్' గడువు పొడిగిస్తారని అంతా భావించారు. కానీ, ఈసీ ఆ అవకాశం లేకుండా చేసింది. తాజా పొడిగింపునకు ముందు ఈసీ కేరళ షెడ్యూల్‌ను సవరించింది. డిసెంబర్ 18 వరకూ గడువు నిర్దేశిరచింది. ఈనెల 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొంది.

# పురపాలక, పట్టణాభివృద్ధిశాఖలో సమగ్ర నీటి నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు.చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం



అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రాడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఉాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## మీరు చేయాల్సిన పనులు నాకే చెబితే ఎలా?

### మంత్రులతో సీఎం చంద్రబాబు వ్యాఖ్య

### కేబినేట్‌కు మంత్రుల ఆసల్యంపై ఆగ్రహం

**అమరావతి :** ఏపీ కేబినెట్ సమావేలో పలు కీలక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం పలు అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్దిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్దిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సీఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు నిర్మిస్తారా? లేదా? అనేది తెలుసు కోవాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్దిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అయితే, కేబినెట్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం సరైన క్రమశిక్షణ పాటించాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు.

## టీటీడీ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

### 320 గ్రాముల బంగారం,రూ.10 లక్షల నగదు దోపిడీ

### సిసి ఫుటేజ్ ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు

**తిరుపతి :** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఉద్యోగి ఇంటిలో భారీ చోరీ జరిగింది. దాదాపు 320 గ్రాముల బంగారంతోపాటు రూ.10 లక్షల నగదును దొంగలు అపహరించారు. దీంతో బాధితుడు తిరుపతి గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ చిన్న గోవిందు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. తిరుమల గ్రామీణ ప్రాంతం పెరుమూలపల్లి పంచాయతీ పరిధిలో మురళీ మోహన్ నివాసిస్తున్నారు. ఆయన తిరుచానూరు టీటీడీ కార్యాలయంలో దఫేదారుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆయన కుమార్తెకు వివాహం నిశ్చయమైంది. వివాహ ఏర్పాట్ల కోసం బుధవారం మురళీ మోహన్ భార్య, కుమార్తె బెంగుళూరు వెళ్లారు. ఇంటికి తాళం వేసి మురళి మోహన్ తిరుచానూరు లోని టీటీడీ కార్యాలయానికి వెళ్లారు. గురువారం ఉదయం మురళీ మోహన్ భార్య, కుమార్తె ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటి తలుపు తాళం పగిలి ఉండడంతోపాటు.. తలుపులు సైతం తీసి ఉన్నాయి. దాంతో మురళి మోహన్‌కు అతడి భార్య, కుమార్తె సమాచారం అందించారు. ఆయన వెంటనే తిరుపతి గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మురళి మోహన్ నివాస పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నిక

### ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటన



**కడప :** కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నిక గురువారం జరిగింది. ఈ ఎన్నికల్లో కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నికయ్యారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో పాక సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైసీపీ కార్పొరేటర్లు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. మేయర్ అభ్యర్థిగా పాక సురేశ్ అభ్యర్థిత్వాన్ని వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. దీంతో పాక సురేశ్ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.అయితే, వైసీపీ పాలక వర్గంలోనే మేయర్ పదవి కోసం ముగ్గురు కార్పొరేటర్లు పోటీపడ్డారు. పోటీలో ఉన్న ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేసేందుకు రంగంలోకి ఎంపీ అవినాశ్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిలు దిగారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోటీలో ఉన్న 47వ డివిజన్ కార్పొరేటర్ పాక సురేశ్‌ను మేయర్‌గా ఎంపిక చేశారు. ఎన్నికలో పాక సురేశ్‌ను అధికారికంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. స్థానిక ఎన్నికలు, మేయర్ పదవీకాలం మూడు నెలలు గడువు మాత్రమే ఉండటంతో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. గత కడప నగర మేయర్ సురేశ్ బాబు అవినీతి, అక్రమాలు వాస్తవమని తేలడంతో మేయర్ పదవిని కూటమి ప్రభుత్వం తొలగించింది. కాగా, కడప నగరమేయర్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల అధికారి జేసీ అతిథి సింగ్‌కు వైసీపీ అభ్యర్థి బీఫామ్, ఏ ఫాం, విప్ నోటీసు కాపీలను వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరూ కార్పొరేటర్ల ఏకాభిప్రాయంతోనే మేయర్ అభ్యర్థిని ఖరారు చేశామని తెలిపారు. ఎవరూ అసంతృప్తికి లోను కాలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నవారే కార్పొరేటర్లుగా ఉన్నారని స్పష్టం చేశారు.

## పెట్టుబడులకు సహకారం అందించాలి



మొదటి పేజీ తరువాయి

చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తోందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఒట్టావాలో పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తోందని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్ తెలిపారు. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. కృత్రిమ మేధస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డీ హైదర్ పేర్కొన్నారు.

## గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్

**పల్నాడు :** వైసిపి నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి కోర్టులో లొంగిపోయారు. గురువారం ఉదయం పల్నాడు జిల్లా మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు వారిద్దరూ వచ్చారు. ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (ఏ6), ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఏ7) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అనంతరం వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి, రెండు వారాల్లోగా కింది కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుండటంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. దానితోపాటు పోలీస్ యాక్ట్ 30ను అమలు చేస్తున్నారు. . పలువురు వైసీపీ నాయకులకు ముందస్తు చర్యల్లో భాగంగా హౌజ్ అరెస్టు చేశారు.

## అనంతపురం జిల్లాలో దారుణం

**అనంతపురం :** అనంతపురం జిల్లాలో దారుణం జరిగింది. కేఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నలుగురు బాలికలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నలుగురు విద్యార్థినులు వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో తాడిపత్రి మండలానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతున్నారు. విద్యార్థినుల గురించి తల్లిదండ్రులకు వార్డెన్ వసంత ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినులు భయపడి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన వార్డెన్ వెంటనే వారిని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలికల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు కుటుంబ సభ్యులు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## ఈహెచ్ఎస్ ద్వారా వైద్య సేవలు

### మెరుగైన సేవల కోసం ఏడుగురు సభ్యులతో కమిటీ

**అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ ద్వారా వైద్య సేవలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏడుగురు సభ్యులుతో కమిటీ వేసింది. ఈ కమిటీ సమస్యలను అధ్యయనం చేసి, పరిష్కారం చూపుతుంది. ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా వైద్య సేవల్లో వస్తోన్న సమస్యల పరిష్కారం సహా, మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం ఏడుగురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని నియమించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఉన్నత స్థాయి కమిటీని నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా జీఏడీ, ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల ముఖ్య కార్యదర్శులు, ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోషియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. కమిటీ సభ్యుడు, కన్వీనర్‌గా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈవోనూ నియమించారు. ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా మెరుగ్గా వైద్య సేవలు అందించే అంశంపై అధ్యయనం చేయాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. 8 వారాల్లో అధ్యయన నివేదికను రాష్ట్రప్రభుత్వానికి అందించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవోను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఓటు కోసం తరలివచ్చిన పల్లె ఓటర్లు

- సాఫీగా కొనసాగుతున్న పోలింగ్ ప్రక్రియ
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, డిసెంబర్ 11( సమయం న్యూస్).:** జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 7.00 గంటలకు కట్టుదిట్టమైన భద్రతా, పరిపాలన ఏర్పాట్ల నడుమ ప్రారంభమైంది. చలి తీవ్రతను లెక్క చేయకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి నిలబడటంతో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తాళ్లపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ బూత్‌లోని ఓటర్ కంపార్ట్మెంట్, బ్యాలెట్ బాక్స్ సీల్, పోలింగ్ ఏజెంట్ల హాజరు, క్యూలైన్ నిర్వహణ, వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట పేట,డిసెంబర్,11(సమయం న్యూస్) :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ మొదటి విడత జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో జిల్లాలోని మద్దూరు కొత్తపల్లి గుండుమాల్ కోస్గి మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీ పీ ఆర్ వో రషీద్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఈనెల 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, డిసెంబర్ 11 ( సమయం న్యూస్).** శీతాకాల విడిదిలో భాగంగా గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, %+ఎవీజ% కమీషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ %జష్ట%. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 83.04 శాతం

- మొత్తం 1,55,544 ఓట్లలో పోలైన ఓట్లు 129165





**మహబూబ్ నగర్, డిసెంబర్ - 11( సమయం న్యూస్).** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ 83.04 శాతం నమోదు అయింది. గండీడ్,నవాబ్ పేట,మహమ్మదాబాద్,రాజా పూర్, మహబూబ్ నగర్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,55,544 ఓట్లు ఉండగా 129165 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 83.04 శాతం పోలింగ్ నమోదు అయింది.

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..మహబూబ్ నగర్ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 33918 మంది ఉండగా 29407 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.86.70 శాతం నమోదు అయింది.గండీడ్ మండలంలో మొత్తం ఓటర్లు 31295 మంది ఉండగా, 24217 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.38 శాతం నమోదు అయింది.

నవాబ్ పేట మండలం లో మొత్తం ఓటర్లు 38535 మంది ఉండగా33,544 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.05. శాతం నమోదు అయింది.రాజాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 20925మంది ఉండగా 18,824 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.96 శాతం నమోదు అయింది.

ముహమ్మదా బాద్ మండలంలో మొత్తం ఓటర్లు 30871 మంది ఉండగా, 23173మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.06 శాతం నమోదు అయింది.




## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల డిసెంబర్ 11,( సమయం న్యూస్). :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 మొదటి విడతలో జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం.



**నిర్మల్ డిసెంబర్11( సమయం న్యూస్). :** జిల్లాలో గురువారం జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా, పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెంబి మండలంలోని ధూమధారి, గుమ్మెణ గ్రామాల్లో, ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి, తర్లపాడ్, గోసంపల్లి, దిలావర్ పూర్ గ్రామాలతో పాటుగా, మమడ మండలంలోని దిమ్మదుర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలకులు తనిఖీ చేశారు. ఎన్నికల సరళిని పరిశీలించి, పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.



## జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తిగా ప్రశాంతం,

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ డిసెంబర్11( సమయం న్యూస్). :** గురువారం సిరికొండ, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి పోలింగ్ పరిస్థితులను సమీక్షించారు. ముందుగా సిరికొండ మండలం సుంకిడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ శాతం పెరిగేలా, ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, వందశాతం పోలింగ్ సాధనే లక్ష్యంగా మెరుగైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓటరు సహాయ కేంద్రం వద్ద ఓటర్ స్లిప్ పంపిణీపై బూత్ స్థాయి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. తరువాత ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నమూనా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడి పోలింగ్ ప్రక్రియ, సిబ్బంది నిర్వాహణ, లాజిస్టిక్ ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లో జరుగుతున్న తొలి విడత ఎన్ని కల పోలింగ్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రశాంతంగా సాగుతోందని తెలిపారు. అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేశామని చెప్పారు. 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి, అలాగే ఓటర్ స్లిప్ చూపించి ఓటు వేయవచ్చని, ఈ విషయంపై బూ త్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్లకు ముందుగా అవగాహన కల్పించామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి ఓటరును పోలింగ్ బూత్ వద్దకు చేర్చేందుకు యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. సమస్యాత్మక బూత్‌లను ప్రత్యేకంగా గు ర్తించి, వాటిలోని పోలింగ్ సరళిని వెబ్‌కాస్టింగ్ ద్వారా కలెక్టర్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ పరిశీలనలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, డీఆర్డీఓ రవీందర్, సిరికొండ తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవోలు రాయిస్‌ఉల్లా, రామ్ ప్రసాద్, తహసీల్దార్ ప్రవీణ్, ఇంద్రవెల్లి ఎంపీడీవో జీవన్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు, విభాగాల సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 11 ( సమయం న్యూస్).** నిజామాబాద్ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. వణికించే చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 19.80 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 50.73 శాతం ఓటింగ్ పూర్తయ్యిందని అధికారులు ప్రకటించారు. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఎడపల్లి మండలం జానకంపేట, ఎం.ఎస్.సీ ఫారంలలో, బోధన్ మండలం పెగడాపల్లిలోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్‌లు, మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టర్ పర్యవేక్షణలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మొదటి విడతలో మొత్తం 184 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 29 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 155 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1642 వార్డు స్థానాలకు గాను 07 స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. మరో 575 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 1060 వార్డు స్థానాలకు తొలి దశలో ఎన్నికలు జరిగాయి. 11 మండలాల పరిధిలో 1440 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి రెండు గంటల వరకు ఒక మోస్తరుగా సాగిన ఓటింగ్, అనంతరం వేగం పుంజుకుంది. ఉదయం 11 గంటల సమయానికే 50 శాతానికి పైగా ఓటింగ్ నమోదయ్యింది. జిల్లా ఎన్నికల అధికారి వినయ్ కృష్ణారెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం సత్ఫలితాలు ఇచ్చింది. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ ప్రతి నివాస ప్రాంతంలో వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫోటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. 71 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని, 31 కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, 40 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించారు. అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. పోతంగల్, కోటగిరి, రుద్రూర్ మండలం సులేమాన్ నగర్, వర్ని మండలం సత్యనారాయణపురం, చందూర్, మోస్రా, బోధన్ మండలం అమ్దాపూర్, ఎడపల్లి తదితర చోట్ల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు డీసీపీ బస్వారెడ్డి పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

- జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న తొలివిడత సర్పంచ్ ఎన్నికలు.
- ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు



**కొడంగల్ నియోజకవర్గం,డిసెంబర్,11(సమయం న్యూస్)** నారాయణపేట జిల్లా పరిధిలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్దూరు, కొత్తపల్లి, గుండుమల్లు, కోస్గి మండలాలలో ఎన్నికల సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దొరేపల్లి, గుండుమల్, సజ్జఖన్ పేట్, ముశ్రీఫా, బోగారం తదితర పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా శాంతియుత వాతావరణం సర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని అలాగే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతి%-%భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు నాల్గు మండలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు

# జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 88.46%

- మొత్తం 1,63, 148 ఓట్లలో పోలైన ఓట్లు 1,44,323
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెడిక్ డిసెంబర్11( సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 88.46% శాతం నమోదు అయింది. పాపన్నపేట, టేక్మాల్, హవేలి ఘనపూర్, పెద్ద శంకరంపేట, రేగోడు, అల్లాదుర్గ్ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందనిఆరు మండలాల్లో కలిపి మొత్తం 1,63,148 ఓట్లు ఉండగా, 1,44,323 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.46 %శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..అల్లాదుర్గ్ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 23,555 మంది ఉండగా,20,784 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.24 %శాతం నమోదు అయింది.హవేలీ ఘన్పూర్ మండలంలో మొత్తం ఓటర్లు 29,646 మంది ఉండగా, 26,328 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.81 %శాతం నమోదు అయింది. పాపన్నపేట మండలంలో మొత్తం ఓటర్లు 36,213 మంది ఉండగా, 32,176 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.85%శాతం నమోదు అయింది.రేగోడు రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,747మంది ఉండగా, 17,085 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.13 %శాతం నమోదు అయింది. శంకరంపేట (ఎ ) మండలంలో మొత్తం ఓటర్లు 28,254 మంది ఉండగా, 24,543 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.87 %శాతం నమోదు అయింది. టేక్మాల్ మండలంలో మొత్తం ఓటర్లు 26,733 మంది ఉండగా, 23,407 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.56% శాతం నమోదు అయింది



## ప్రశాంత వాతావరణంలో పోలింగ్

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వివిధ గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలన

**కరీంనగర్ డిసెంబర్11( సమయం న్యూస్). :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. రామడుగు మండలం వెదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, కొత్తపల్లి మండలం బద్దిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ అక్కడి ఎన్నికల అధికారులను ఆదేశించారు.

## పెద్దపల్లి జిల్లాలో 82.27 శాతం పోలింగ్ నమోదు.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కలెక్టరేట్ లో మొదటి దశ పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్ 11( సమయం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో మొదటి విడత 82.27 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి కేంద్రంలో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాలకు సంబంధించి ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ స్క్రీన్స్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించి నమోదైన పోలింగ్ శాతం వివరాలను కలెక్టర్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాల పరిధిలో 82.27 శాతం వరకు పోలింగ్ నమోదైందని, లక్షా 18 వేల 346 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "నమస్తే" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

- మేయర్ గుండు సుధారాణి
- సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు "నమస్తే కార్యక్రమం"పై అవగాహన



**వరంగల్ డిసెంబర్ 11( సమయం న్యూస్) :** డి స్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు"నమస్తే -నేషనల్ ఆక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్) కార్యక్రమాన్ని సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధ వారం డి స్లెడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మల వ్యర్థాలు నిర్వహించే సిబ్బందికి నమస్తే కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని అన్నారు. మాన్యువల్ పద్ధతికి పూర్తిగా చెక్ పెట్టి, డ్రైన్స్ నుంచి వ్యర్థాలను యంత్రాలతోనే తొలగించాలని. ఇది కార్మికుల భద్రతకు, పరిశుభ్రత ప్రమాణాలకు అత్యంత అవసరమని అన్నారు. డీ-స్లడ్జింగ్ కార్యకలాపాలను సురక్షితంగా, ప్రమాణాలతో నిర్వహించేందుకు ఎంపానెల్ చేసిన ఏజెన్సీ ద్వారా ఆపరేటర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. మరింత సమర్థంగా సేవలు అందించేందుకు ప్రతి ఆపరేట ర్‌కు మూడు వార్డులను కేటాయించి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకుల డీ-స్లడ్జింగ్ తప్పనిసరిగా చేపట్టేలా షెడ్యూల్ రూపొందిస్తున్నామని చెప్పారు. సెప్టిక్ ట్యాంకు ఆపరేటర్లు టోల్ ఫ్రీ నంబర్ 11420 పై ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకు శుభ్రపరచుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.అధికారులు మరియు ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి నగరంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని మేయర్ గుండు సుధారాణిసూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ రా జేష్ ఆస్కి ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**కొడంగల్ మండలం, డిసెంబర్,11(సమయం న్యూస్) :** కొడంగల్ మండలంలోని చిట్లపల్లి, సంగాయిపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను కొడంగల్ తహశీల్దార్ పి రాంబాబు తో కలిసి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పరిశీలించారు.

## జిల్లాలో తొలి విడత పోలింగ్ శాతం 84.58

**మొత్తం ఓట్లు 66,689.పోలైన ఓట్లు 56,403**

**నారాయణ పేట జిల్లా,డిసెంబర్,11(సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తొలి విడత ఎన్నికల పోలింగ్ 84.58 శాతం నమోదు అయింది. కొడంగల్ నియోజకవర్గం లోని గుండుమల్, కోస్గి,కొత్తపల్లి, మద్దూరు మండలాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 66,689 ఓట్లు ఉండగా, 56,403 ఓట్లు పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.58 శాతం పోలింగ్ నమోదు అయింది. అయితే నాలుగు మండలాల్లో మొత్తం 34,146 మంది మహిళా ఓటర్లకు గాను 27,837 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 32,540 మంది పురుష ఓటర్లకు గాను 28,566 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నాలుగు మండలాలలో అత్యధికంగా కోస్గి మండలంలో 86.7 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా గుండుమల్ మండలంలో 83.06 పోలింగ్ నమోదు అయింది.

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..

గుండుమల్ మండలంలో మొత్తం ఓటర్లు 15,534 మంది ఓటర్లు ఉండగా, 12,903 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 83.06 శాతం పోలింగ్ నమోదు అయింది.కోస్గి మండలంలో మొత్తం ఓటర్లు 16,805 మంది ఉండగా, 14,570 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ మండలంలో 86.7 శాతం పోలింగ్ నమోదు అయింది.కొత్తపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 12,753 మంది ఉండగా, 10,466 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 83.17 శాతం పోలింగ్ నమోదు అయింది.ఇక మద్దూరు మండలంలో మొత్తం ఓటర్లు 21,597 మంది ఉండగా, 16,552 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం నాలుగు మండలాలు కలిపి 84.58 శాతం పోలింగ్ నమోదు అయింది.

## విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం ఎస్పీ డాక్టర్ వినీత్ IPS



**నారాయణపేట, డిసెం బర్, 11(సమయం న్యూస్) :** ఎన్నికల ప్రక్రియ మొత్తం మూడు దశలు పూర్తిగా ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తి స్థాయిలో అమల్లోనే ఉంటుందని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు.మొదటి దశలో నారాయణపేట జిల్లా నాలుగు మండలాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఫలితాలు వచ్చినా, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సమావేశాలు, బైక్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.శాంతి-భద్రతల పరిరక్షణ కోసం ఎంసీసీ( MCC) పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలను ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలిపారు.

## ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 11( సమయం న్యూస్). :** రబీ సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎడపల్లి మండలం జానకంపేటలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాగా, ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డు పై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.

## జిల్లా పోలీస్ కమాండ్&కంట్రోల్ సెంటర్ నుండి గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ..

- వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా..



**వికారాబాద్, డిసెంబర్,11(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పోలీస్ కమాండ్ % కంట్రోల్ సెంటర్ నుండి గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణను జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా, ఐపీఎస్, వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ఎస్పీ అన్ని పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు మరియు సమర్థవంతమైన బందోబస్తు, సున్నితమైన క్యూ నిర్వహణ మరియు ప్రశాంతమైన పోలింగ్ వాతావరణాన్ని నిర్వహించడానికి క్షేత్ర స్థాయి అధికారులకు అవసరమైన ఆదేశాలను జారీ చేశారు. పోలింగ్ ప్రక్రియ సురక్షితంగా మరియు సక్రమంగా పూ-ర్తయ్యేందుకు వీలుగా, పోలీసు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు ఏదైనా పరిస్థితికి తక్షణమే స్పందించాలని ఎస్పీ తెలిపినారు.

## ప్రవేటు ఆసుపత్రుల్లో అందించే సేవల ప్రైస్ లిస్ట్ ను పొందపర్చాలి.

- తుకారాం రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**కొత్తగూడెం డిసెంబర్11( సమయం న్యూస్) :** ఈ రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పాల్వంచలోని శ్రీ విజయ నర్సింగ్ హెూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆయన క్రింది సూచనలు చేశారు:

ఆసుపత్రిలో రోగులకు అందించే సేవల ప్రైస్ లిస్ట్ ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. ల్యాబ్‌లో నిర్వహించే రక్తపరీక్షల ధరల జాబితా కూడా రిసెప్షన్ వద్ద ఉంచాలి. ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల పేర్లను కూడా స్పష్టంగా ప్రదర్శించాలి. వాడే వైల్స్ మూత తొలగించిన వెంటనే, వాటిపై తేదీ మరియు సమయం తప్పనిసరిగా నమోదు చేయాలి. కాన్పులు నిర్వహించే గదులను శుభ్రంగా ఉంచి, అవసరమైన మందులను తగిన విధంగా నిల్వ చేయాలి. ఆసుపత్రి నిర్వహణలో కనుగొన్న అసమానతలు మరల పునరావృతం కాకూడదని డాక్టర్ తుకారం రాథోడ్ హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలోDy .pmo మోహన్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల మొదటి దఫా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం డిసెంబర్11( సమయం న్యూస్).:** ఈ రోజు ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. అశ్వాపురం మండలం ఆనందపురం,మణుగూరు మండలం సమితి సింగారం,బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి,బిపిఎల్ పాఠశాల,సారపాక మజీద్ రోడ్డు ప్రభుత్వ పాఠశాల అనంతరం భద్రాచలం పంచాయతీలోని ప్రభుత్వ బీఈడీ కళాశాల,నన్నపునేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదలగు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటి దఫా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు,సిబ్బంది సమర్ధవంతంగా తమ విధులను నిర్వర్తించడం జరుగుతుందని ఈ సందర్బంగా ఎస్పీ తెలిపారు.

## క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్.



**కొడంగల్ మండలం, డిసెంబర్,11(సమయం న్యూస్) :** కొడంగల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గా గుర్తించబడిన హస్నాబాద్ మరియు పర్సాపూర్ గ్రామాలలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ ను పర్యవేక్షించారు. అనంతరం, జిల్లా ఎస్పీ అక్కడే ఉన్న పోలింగ్ బూత్ లెవల్ అధికారులతో మరియు పరిగి డీఎస్పీ తో మాట్లాడటం జరిగింది.

# ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలి.

- సిద్దిపేట కలెక్టర్ హైమావతి.
- మంతూరు, అనాజిపూర్‌లో ఓటింగ్ సరళి పరిశీలన.



**రాయపోల్,డిసెంబర్ 11:** "జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని, ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా పోలింగ్ జరుగుతోందని అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. బుధవారం ఆమె రాయపోల్ మండలంలోని మంతూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అనాజిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ

"మధ్యాహ్నం 1 గంట వరకు క్యూ లైన్‌లో ఉన్న వారికే మాత్రమే ఓటు వేసే అవకాశం ఇవ్వాలన్నారు. ఆ తరువాత కొత్తగా వచ్చే ఓటర్లను అనుమతించరాదన్నారు. ఓటింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్స్‌లకు లాక్ వేసి సీల్ చేయాలని,లంచ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రాసెస్ మొదలవుతుందని స్పష్టం చేశారు. కౌంటింగ్ సెంటర్లలో ఏజెంట్లు గానీ, పోలింగ్ సిబ్బంది గానీ మొబైల్ ఫోన్లు ఉపయోగించే వీలు లేదన్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాల ప్రకారం కౌంటింగ్‌ను అత్యంత పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలన్నారు. పై అధికారుల అనుమతి వచ్చిన తరువాతనే ఫలితాలను వెలువరించాలని ఆమె ఆదేశించారు.

# ప్రశాంతంగా మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, డిసెంబర్-11:( సమయం న్యూస్ ) :** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో 90.08 శాతం నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 23.29 శాతం, 11 గంటల వరకు 52.25 శాతం, 1 గంట వరకు 86.95 శాతం పోలింగ్ నమోదైందని, 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొ-ంత్తం ఖమ్మం జిల్లాలో 90.08 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగిన బోనకల్ మండలంలో 90.85 శాతం, చింతకాని మండలంలో 91.05 శాతం, కొణిజెర్ల మండలంలో 89.61 శాతం, మధిర మండలంలో 90.08 శాతం, రఘునాథపాలెం మండలంలో 91.09 శాతం, వైరా మండలంలో 90.67 శాతం, ఎర్రుపాలెం మండలంలో 87.28 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సందర్భంగా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలి ంచారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళి మేరకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పోలింగ్ సరళి పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత జి పి ఎన్నికల ప్రచారానికి నేటి తో ముగింపు



**సిద్దిపేట డిసెంబర్11( సమయం న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఈనెల 14వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్నందున ఎన్నికల నిబంధనల మేరకు 2వ విడత ఎన్నికలు జరగనున్న అక్కన్నపేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూర్, దుబ్బాక, మిరుదొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మరియు తొగుట మండలాలలోని గ్రామాలలో ఈనె ల 12వ తేదీన సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండలాల పరిధిలోని గ్రామాలలో ఈనెల 12వ తేదీన సాయంత్రం 5:00 గంటల తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 10 మండలాల గ్రామాల పరిధిలోగల మద్యం దుకాణాలను కూడా 12వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి 14వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మూసివేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో ఆదేశించారు.

## తార్నాక రహదారుల అభివృద్ధికి డిప్యూటీ మేయర్ ప్రత్యేక పర్యటన

**హైదరాబాద్, డిసెంబర్ 11( సమయం న్యూస్)** తార్నాకలో రోడ్ల విస్తరణ, మరమ్మతులు కీలక సమస్యగా నిలుస్తున్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఈరోజు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి స్ట్రీట్ నెంబర్ వన్ లైన్ ప్రాంతంలో నూతన రోడ్డుపనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా అధికారులు తో మాట్లాడిన ఆమె, తార్నాక డివిజన్‌లో రహదారుల దయనీయ పరిస్థితిని వివరించి, తాత్కాలికం కాకుండా శాశ్వత స్థాయిలో నాణ్యమైన రోడ్లను రూపొందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని ఆదేశించారు. స్థానికులతో మాట్లాడిన డిప్యూటీ మేయర్, తార్నాక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి జిహెచ్ఎంసి బడ్జెట్ నుండి అవసరమైన రహదారి పనులు ఆమోదించేందుకు కృషి చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఎన్నికల కౌంటింగ్..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కౌంటింగ్ ప్రక్రియ ముగియగానే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వర్తించాలి
- మొదటి దశ పంచాయతీ ఎన్నికల

కౌంటింగ్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్ 11( సమయం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో మొదటి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్ మండలం గుండారం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్, రామగిరి మండలంలోని కలవచర్ల జడ్పీహెచ్ఎస్ లో జరుగుతున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ముందుగా లెక్కించాలని అన్నారు. వార్డు సభ్యుల కౌంటింగ్, సర్పంచ్ కౌంటింగ్ సమాంతరంగా నిర్వహించేందుకు అవసరమైన మేర సిబ్బంది, ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ లో ఎక్కడా ఎటువంటి అలసత్వం, తొందరపాటు లేకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత గ్రామంలో గెలుపొందిన వార్డు సభ్యులు, సర్పంచ్ లకు రిటర్నింగ్ అధికారులు సర్టిఫికెట్ అందించడంతో పాటు వార్డు సభ్యుల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా ఈరోజు ముగిసే విధంగా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రశాంతం

- 87.33 శాతం పోలింగ్ నమోదు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



**జనగాం డిసెంబర్11( సమయం న్యూస్) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో..జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం జిల్లాలోని.. గన్పూర్, చిల్పూర్ రఘునాథ్ పల్లి, జాఫర్గడ్, లింగాల గణపురం మండలంలో జరిగిన మొదటి విడుద ఎన్నికల సందర్భంగా...87.33 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలేత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

- మూడు మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్



**హనుమకొండ డిసెంబర్ 11( సమయం న్యూస్) :** హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. మొదటి విడతలో జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైంది. మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కమలాపూర్ మండలం శంభునిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో, ఉప్పల్ లోని ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఎంతమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఎన్నికల సిబ్బంది, పోలీసు సిబ్బంది గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ అనంతరం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పోలింగ్ కేంద్రాల వారిగా త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులకు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులను పోలింగ్ సరళి ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్లను ఓటరు స్లిప్ తో పాటు గుర్తింపు కార్డులు తెచ్చుకున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ సరళీ గురించి కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం లో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని, పోలింగ్ ప్రశాంతంగా సాగే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. పోలింగ్ నిర్వహణతోపాటు కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మూడు మండలాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్ కుమార్, తహసిల్దార్ ప్రసాద్ రావు, భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ రాజేష్, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, తహసిల్దార్ సురేష్ కుమార్, స్పెషలాఫీసర్ నరసింహస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తీవ్రమైన నడుము నొప్పి గల మహిళ కు పెద్ద పల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స.





**పెద్ద పల్లి డిసెంబర్11( సమయం న్యూస్). :** పెద్దపల్లి జిల్లాలో తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన ఒక 33 సంవత్సరాల మహిళలకు గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఉండడం జరిగింది. ఆమెను పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ సాయి ప్రసాద్ జనరల్ సర్జన్ చూసి అడ్మిట్ చేసి అన్ని రకాల పరీక్షలు చేయించడం జరిగింది. స్కానింగ్ లో ఈమెకు అపెండెక్స్ అని తేలడంతో వెంటనే వైద్య బృందం ల్యాప్రోస్కోపిక్ ద్వారా సర్జరీ చేయడం జరిగింది. అదేవిధంగా కూనారము కు చెందిన ఒక 21 సంవత్సరాల యువకుడు గత రెండు సంవత్సరాలుగా కుడి వైపు కడుపులో తీవ్రమైన నొప్పి తో బాధపడడం జరిగింది. ఇతను కూడా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సాయిప్రసాద్ గారి సూచనల మేరకు అన్ని రకాల పరీక్షలు చేసుకోగా స్కానింగ్ లో గ్లాడ్ బ్లాడర్ లో రాళ్లు ఉన్నాయని తెలియడం జరిగింది. వెంటనే స్పందించిన వైద్య బృందం లాప్రోస్కోపిక్ ద్వారా ల్యాప్ కోలాసిస్టెక్టమీ సర్జరీ చేయడం జరిగింది. సర్జరీ చేసిన వైద్య బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి మరియు రేడియాలజీ వైద్యులు డాక్టర్ సుప్రియ మరియు డాక్టర్ సంధ్యారాణి గార్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి కావున ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు



**హనుమకొండ డిసెంబర్11 ::** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.శివ కుమార్ నాయుడు గురువారం పరిశీలించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు చింతలపల్లి, దామెర, బావు పేట, కమలాపూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, ఎంపీడీవోలు బాబు, విజయ్ కుమార్, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ప్రసాద్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాల ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగాం డిసెంబర్11( సమయం న్యూస్) :** రెండవ విడత పోలింగ్ కి సంబందించిన మండలాల్లో... రేపు పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాల ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు జనగామ ఎంపీడీవో ఆఫీస్, నర్మె ట్ట ఎంపీడీవో ఆఫీస్, తరిగొప్పుల లోని రైతు వేదిక, బచ్చన్నపేట ఎంపీడీవో ఆఫీస్ లో ఏర్పాటు చేసే ఈ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు... పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులు తమ ఓటు హక్కు ను వినియోగించు కోవచ్చన్నారుఅలాగే మూడవ విడత ఎన్నికలకు సంబందించి..ఈ నెల 15 న దేవరపుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని ఎంపీడీఓ ఆఫీసుల్లో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు ఎన్నికల విధులకు సంబందించిన ఆర్డర్ కాపీ తో పాటు, ఓటర్ ఐడి కార్డు, ఫామ్ 14 ని తీసుకెళ్లి పోస్టల్ బ్యాలట్ కి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు

# పోలింగ్ సరళిని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్-సీతాలక్ష్మి



**మద్దూరు మండలం, డిసెంబర్,11(సమయం న్యూస్) :** నారాయణ పేట జిల్లాలో తొలి విడత ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి పరిశీలించారు.మద్దూరు మండలంలోని పెదిరిపాడు, చెన్నారెడ్డి పల్లి, కొత్తపల్లి మండల కేంద్రం, కొత్తపల్లి తండా లోని పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఇంత వరకు ఎంత పోలింగ్ నమోదు అయిందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం.

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS
- ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు పూర్తిగా నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



**వికారాబాద్,డిసెంబర్,11(సమయం న్యూస్) :** జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ పేర్కొన్నారు.తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఎంసిసి కొనసాగుతున్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సిందే.నియమాలను అతిక్రమించే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం

- 74 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్.



**నారాయణపేట, డిసెంబర్,11(సమయం న్యూస్) :** ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించి గైర్హాజరు అయిన 74 మంది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల విధు లకు జిల్లా వ్యాప్తంగా 74 మంది ఎన్నికల సిబ్బంది గైర్హాజరయ్యారని, వారికి షోకాస్ నోటీసులు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# ఓటు హక్కు వినియెగించుకున్న మాజీ ఎమ్మెల్యే

- నూతన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే









**బషీరాబాద్ మండలం, డిసెంబర్,11(సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఇందరచేడ్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, రాష్ట్ర మీడియా ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రమోదిని...తాండూరు మండలం చింతామణిపట్టణం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కుర్వ మౌనిక మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలువగా వారికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పైలెట్ రోహిత్ రెడ్డి

సమయం

www.epaper.samayamdaily.net

## గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో సమావేశమైన మాజీ ఎంపీ, మాజీ పీసీసీ చీఫ్, కాంగ్రెస్ సీనియర్ బిసి నేత వి. హెచ్ ..

రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ల పైన సుదీర్ఘంగా చర్చించిన నేతలు..

**హైదరాబాద్ డిసెంబర్11( సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు అమలు కోసం చేసిన కులగణన, బిసి కమిషన్ ఏర్పాటు, డెడికేషన్ కమిషన్ నివేదిక, అసెంబ్లీ, మండలి తీర్మానాలు, కేబినెట్ తీర్మానాలు తదితర అంశాలు. కాంగ్రెస్ పార్టీ పరంగా బిసి సంఘాలతో సమావేశాలు, రౌండ్ టేబుల్ మీటింగ్ లు, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మీటింగ్ లు తదితర కార్యక్రమాలు చేసిన అంశాలపై చర్చ..ప్రస్తుతం బిసి రిజర్వేషన్లు అంశం ముగిసిన అధ్యాయం కాదు అని ఎలాగైనా సాధించి తీరాలని అందుకు తగిన విధంగా వ్యూహాలు రూపొందించాలని చర్చించిన నాయకులు. రాష్ట్రంలోని కాంగ్రెస్ బిసి నాయకులు ఏఐసీసీ అగ్రనేత ను కలిసి జాతీయ స్థాయిలో మరింత వత్తిడి పెంచేలా పోరాటం చేయాలని ప్రతిపాదన..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ని రాష్ట్రం నుంచి అఖిల పక్షం ప్రతినిధి బృందం కలిసే విదంగా ప్రయత్నం చేయాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కోరిన వి. హెచ్..బిసి రిజర్వేషన్లు విషయంలో ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లు అంశంలో అన్ని రకాల సాంకేతిక, చట్టపరమైన, న్యాయ పరమైన చర్యలు తీసుకున్నామని వివరించి ఇక్కడ బిసి రిజర్వేషన్లు అమలు చేసే విధంగా విజ్ఞప్తి చేయాలని కోరిన వి. హెచ్

## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట డిసెంబర్11( సమయం న్యూస్) :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ మొదటి విడత జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో జిల్లాలోని మద్దూరు కొత్తపల్లి గుండుమాల్ కోస్గి మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీ పీ ఆర్ వో రషీద్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు.

**నారాయణ పేట డిసెంబర్11( సమయం న్యూస్).:** గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజున విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరిగే నారాయణపేట, దామర గిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల 14న ఆదివారం, ముందు రోజు 13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే మక్తల్, మాగనురు, కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల్లో పోలింగ్ రోజు ఈ నెల 17వ తేదీన, ముందు రోజు 16వ తేదీన అన్ని విద్యాసంస్థలకు సెలవులు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. సెలవులను వినియోగించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

## జిల్లాలో తొలి విడత పోలింగ్ శాతం 84.58

మొత్తం ఓట్లు 66,689.పోలైన ఓట్లు 56,403

**నారాయణ పేట డిసెంబర్11( సమయం న్యూస్).:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తొలి విడత ఎన్నికల పోలింగ్ 84.58 శాతం నమోదు అయింది. గుండుమల్, కోస్గి,కొత్తపల్లి, మద్దూరు మండలాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 66,689 ఓట్లు ఉండగా, 56,403 ఓట్లు పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.58 శాతం పోలింగ్ నమోదు అయింది. అయితే నాలుగు మండలాల్లో మొత్తం 34,146 మంది మహిళా ఓటర్లకు గాను 27,837 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 32,540 మంది పురుష ఓటర్లకు గాను 28,566 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నాలుగు మండలాలలో అత్యధికంగా కోస్గి మండలంలో 86.7 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా గుండుమల్ మండలంలో 83.06 పోంగ్ నమోదు అయింది.

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..

గుండుమల్ మండలంలో మొత్తం ఓటర్లు 15,534 మంది ఓటర్లు ఉండగా, 12,903 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 83.06 శాతం పోలింగ్ నమోదు అయింది.కోస్గి మండలంలో మొత్తం ఓటర్లు 16,805 మంది ఉండగా, 14,570 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 86.7 శాతం పోలింగ్ నమోదు అయింది.కొత్తపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 12,753 మంది ఉండగా, 10,466 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 83.17 శాతం పోలింగ్ నమోదు అయింది.ఇక మద్దూరు మండలంలో మొత్తం ఓటర్లు 21,597 మంది ఉండగా, 16,552 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం నాలుగు మండలాలు కలిపి 84.58 శాతం పోలింగ్ నమోదు అయింది.

## రెండో విడత పోలింగ్ జరిగే మండలాల్లో ప్రచార కార్యక్రమాలు నిషేధం

**నారాయణ పేట డిసెంబర్11( సమయం న్యూస్). :** జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే నారాయణపేట,దామారగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలో ఈ నెల 12 సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారం ముగించాలని, ఆ రోజు సాయంత్రం 5 గంటల తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేధం అని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఆయా మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుందని ఆమె తెలిపారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని ఆమె తెలిపారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం.

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**సూర్యాపేట డిసెంబర్11(సమయం న్యూస్):** సూర్యాపేట మండలం యర్కారం జడ్పీ హెచ్ ఎస్, ఎం పి పి ఎస్, జాజిరెడ్డిగూడెం మండలం ఆడివేంల, రామన్నగూడెం ఎం పి పి ఎస్ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించి సందర్శకుల ఫారం లో ఆయన వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత కింద జరిగే పంచాయతీ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ఉదయం 9 గంటల వరకు జిల్లాలో 27% పోలింగ్ నమోదయిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో నిషేధిత ఆంక్షలు అమలులో ఉంటాయని, ఓటు వేసిన వారు అలాగే వాహనాలు పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండకుండా చూసుకోవాలని పోలీసులకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ కు అధికారులు, అభ్యర్థులు సహకరించాలని కోరారు.

యర్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని 10 వార్డులలో మొత్తం 2157 ఓట్లు ఉన్నాయని,ఉదయం 9 గంటల వరకు 40 శాతం పోలింగ్ నమోదయిందని అలాగే ఆడివేంల గ్రామ పంచాయతీ పరిధిలో ని 10 వార్డులలో మొత్తం 1390 ఓట్లు ఉన్నాయని ఉదయం 9 గంటల వరకు 26.83 % పోలింగ్ నమోదయిందని, రామన్నగూడెంలో 10 వార్డులలో మొత్తం 2101 ఓట్లు ఉన్నాయని ఉదయం 9 గంటల వరకు 25.51 % పోలింగ్ నమోదు అయినందని ఆర్వోలు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్లు కృష్ణయ్య, శ్రీకాంత్,ఆర్వోలు లింగయ్య,శ్రీనివాస్, వెంకట నారాయణ,ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందరుచిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాల పల్లి డిసెంబర్11( సమయం న్యూస్). :** గురువారంజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలంలోని జెడ్పీ ప్రాథమికోన్నత పాఠశాల, గాంధీనగర్‌లోని సిఎస్ఐ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉదయం 10 గంటలకు గంటలకు నమోదైన పోలింగ్ శాతం, కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ సందర్శన రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొదటి విడత జరుగుతున్న గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లో గ్రామ పంచాయతి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఉదయం నుండి మంచి ఓటు హక్కు వినియోగానికి వస్తున్నారని, ఇంకా ఓటు వేయని అర్హులందరూ మధ్యాహ్నం 1 గంటకు ముందుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లాలో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

జిల్లాలో పోలింగ్ 83. 95% నమోదు

హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి



**హనుమకొండ: డిసెంబర్11( సమయం న్యూస్). :** గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 21.73 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 18.66 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 15.39 పోలింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా ఉదయం 11 గంటల వరకు భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ శాతం 55.46 నమోదు కాగా, ఎల్కతుర్తి మండలంలో 50.18 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో పోలింగ్ 43.49% నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు భీమదేవరపల్లి మండలంలో 82.61 పోలింగ్ శాతం నమోదవగా, ఎల్కతుర్తి మండలంలో 86.17 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 72.75 పోలింగ్ శాతం నమోదయిందన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మొత్తం 83.95 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. మూడు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.

భీమదేవరపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 40,897 మంది ఉండగా, 33,783 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.61 శాతం నమోదు అయింది.ఎల్కతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 31915 మంది ఉండగా, 37,621 మంది ఓటు హక్కు వినియోగిరుకున్నారు. 86.55 శాతం నమోదు అయింది.కమలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 55,839 మంది ఉండగా, 46,599 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.45 శాతం నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రభాగంలో నిలవాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**హైదరాబాద్ డిసెంబర్11( సమయం న్యూస్):** న్యూ మిస్ మ్యాటిక్స్ (నాణేల అధ్యయనం), వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో ఏర్పాటుచేసిన coinage and economy of southeren india(దక్షిణ భారతదేశ నాణేలు మరియు ఆర్థిక వ్యవస్థ) అనే అంశంపై న్యూ మిస్ మ్యాటిక్ సొసైటీ ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు రెండు రోజులు జరిగే కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఒక చిన్నదరిపడిగులా కొత్త ఆలోచనలు రగిలించే వేదిక కావాలని నా ఆశ అన్నారు. వివిధ సంస్థల మధ్య సహకారం పెరగాలి, యువ పరిశోధకులు అంతర్జాతీయ అధ్యయనాలపై దృష్టి పెట్టాలి, న్యూ మిస్ మ్యాటిక్స్, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ ముందంజలో నిలవాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. వారసత్వ ఆధారిత పరిశోధనకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మన రాష్ట్రాన్ని శాస్త్రీయ అధ్యయనం, సంస్కృతి సంరక్షణ, జ్ఞాన ఉత్పత్తిలో కేంద్రీకృత హబ్‌గా తీర్చిదిద్దడంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సదస్సు స్వతహాగానే చారిత్రాత్మకమైనది. వారసత్వ శాఖ ఇంతకు ముందు పురావస్తు %డ% మ్యూజియంల శాఖ114 ఏళ్ల ప్రయాణంలో తొలిసారిగా నాణేలపై మాత్రమే సర్వాంగ సుందరమైన జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీయం అన్నారు. సామ్రాజ్యాలు ఉదయించడం మరియు అస్తమించడం చూసిన ఈ శాఖకు ఇది నిజంగా ఒక అద్భుతమైన మైలురాయి అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సదస్సు తెలంగాణకే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలకూ గర్వకారణం అన్నారు. నేటి తెలంగాణ ప్రాంతంలో వారి ఉనికికి ఉన్న తొలితరపు ఆధారాలలో ఇదొకటి అని డిప్యూటీ సీఎం తెలిపారు.సమావేశంలో తెలంగాణ హెరిటేజ్ డైరెక్టర్ అర్జునరావు, న్యూ మిస్ మ్యాటిక్ ఇండియా సొసైటీ చైర్మన్ డాక్టర్ డి. రాజారెడ్డి, న్యూ మిస్ మ్యాటిక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీలు ప్రొఫెసర్ పి.ఎన్. సింగ్, ప్రొఫెసర్ బిందు దత్తాత్రేయ, డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందా ఎన్ ఎర్ర హిస్టారిక్ సైట్ ఇన్ తెలంగాణ, ఆర్ట్, ఆర్కిటెక్చర్, ఐకోనోగ్రఫీ పుస్తకాలను ఆవిష్కరించారు.

# రెండో టీ20లో సఫారీల ఘనవిజయం

## డికాక్ మెరుపు ఇన్నింగ్స్
## సమష్టిగా విఫలమైన టీమ్ఇండియా

ముల్లాన్‌పూర్: భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా తొలి పోరులో ఎదురైన ఓటమికి దక్షిణాఫ్రికా బదులు తీర్చుకుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో ఆ జట్టు 51 పరుగుల తేడాతో మెన్ ఇన్ బ్లూను ఓడించి జయభేరి మోగించింది. సౌతాఫ్రికా నిర్దేశించిన 214 పరుగుల రికార్డు ఛేదనలో టీమ్ఇండియా.. 19.1 ఓవర్లలో 162 రన్స్‌కే ఆలౌట్ అయింది. టాపార్డర్ విఫలమవగా తిలక్ వర్మ (34 బంతుల్లో 62, 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) పోరాడినా అతడికి అండగా నిలిచేవారు లేకపోవడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. క్వింటన్ డికాక్ (46 బంతుల్లో 90, 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత ఓవర్లలో 213/4 పరుగుల భారీ స్కోరుచేసింది. భారత పేసర్లు అర్ష్‌దీప్, బుమ్రా దారుణంగా విఫలమైనా వరుణ్ చక్రవర్తి (2/29) ఫర్వాలేదనిపించాడు. డికాక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. ఇరుజట్ల మధ్య మూడో టీ20 ఈనెల 14న ధర్మశాలలో జరుగుతుంది.

**డికాక్ దంచుడు**

ఇటీవలే పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన డికాక్.. టీ20ల్లో రెండు డకౌట్ల తర్వాత తన విలువను చాటే ఇన్నింగ్స్‌ను ఆడాడు. ఆరంభం నుంచే భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన డికాక్ క్రీజులో ఉన్నంతసేపు సఫారీ స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. అర్ష్‌దీప్ వేసిన తొలి ఓవర్లోనే సిక్స్‌తో పరుగుల వేటను ఆరంభించిన డికాక్.. అతడితో పాటు బుమ్రాను టార్గెట్ చేశాడు. అర్ష్‌దీప్ 3వ ఓవర్లో 4,6తో 12 రన్స్ రాబట్టిన అతడు.. బుమ్రా ఓవర్లోనూ సిక్స్ కొట్టాడు. వరుణ్ తొలి బంతికే రీజా హెండ్రిక్స్ (8)ను ఔట్ చేసినా డికాక్ జోరు తగ్గలేదు. హార్దిక్ 9వ ఓవర్లో బౌండరీతో 26 బంతుల్లోనే అతడి హాఫ్ సెంచరీ పూర్తయింది.

11వ ఓవర్లో అర్ష్‌దీప్ ఏకంగా ఏడు వైడ్లు వేయడంతో పాటు మొత్తంగా 18 రన్స్ ఇచ్చాడు. మార్క్రమ్ (29).. వరుణ్ 12వ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టినా ఆఖరి బంతికి అక్షర్ పటేల్‌కు క్యాచ్ ఇచ్చాడు. శతకం దిశగా సాగుతున్న డికాక్‌ను వరుణ్ తన ఆఖరి బోల్తా కొట్టించాడు. బ్రెవిస్ (10)ను అక్షర్ పెవిలియన్‌కు పంపినా ఆఖర్లో ఫెరీరా (16 బంతుల్లో 30లి, 1 ఫోర్, 3 సిక్స్‌లు) మిల్లర్ (12 బంతుల్లో 20లి, 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడి సఫారీలకు భారీ స్కోరు కట్టబెట్టారు.






**తిలక్ పోరాడినా..**

ఛేదనలో భారత టాపార్డర్ మరోసారి నిరాశ పరిచింది. మొదటి 4 ఓవర్లలోనే మూడు కీలక వికెట్లను కోల్పోయి ఛేదనను మరింత కష్టతరం చేసుకుంది. గిల్ తానెదుర్కొన్న తొలి బంతికే డకౌట్ అవగా కెప్టెన్ సూర్య (5) చెత్త ఫామ్‌ను కొనసాగించాడు. రెండు సిక్సర్లు కొట్టిన అభిషేక్ (17)దీ అదేబాట! బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన అక్షర్ పటేల్ (21) సైతం ఆకట్టుకోలేకపోయాడు. 32 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయిన దశలో క్రీజులోకి వచ్చిన తిలక్.. ఆరంభంలో దూకుడుగా ఆడి 27 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తిచేశాడు. హార్దిక్ (21) వేగంగా ఆడలేకపోయినా జితేశ్ (27), తిలక్ పోరాడారు. అయితే ఆఖరి 3 ఓవర్లలో 72 రన్స్ కావాల్సి ఉండటంతో ఛేదన కష్టమేనని తేలిపోయింది. వేగంగా ఆడే క్రమంలో జితేశ్ నిష్క్రమించడంతో భారత ఓటమి ఖరారైంది.

**సంక్షిప్త స్కోర్లు**

దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 213/4 (డికాక్ 90, ఫెరీరా 30, వరుణ్ 2/29, అక్షర్ 1/27)బీ భారత్: 19.1 ఓవర్లలో 162 (తిలక్ 62, జితేశ్ 27, బార్ట్‌మన్ 4/24, యాన్సెన్




## నేటి నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం

### భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం

యూఏఈ వేదికగా నేటిఅండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు. నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈసారి కూడా భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో టీమిండియా షెడ్యూల్ ఏమిటో, దాయాది దేశంతో ఎప్పుడు తలపడుతుందో తెలుసుకుందాం. అండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు.టోర్నమెంట్ ప్రారంభం గ్రూప్ దశతో అవుతుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్... మలేషియా, యూఏఈలతో కలిసి గ్రూప్ Aలో ఉన్నాయి. గ్రూప్ Bలో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ జట్లు ఉన్నాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్కోసారి ఆడుతుంది. ఆ తర్వాత రెండు గ్రూప్‌ల నుండి టాప్ 2 జట్లు సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ టోర్నమెంట్ ఫైనల్ డిసెంబర్ 21న జరగనుంది.

**అండర్-19 ఆసియా కప్ కోసం భారత జట్టు (స్క్వాడ్)**

ఆయుష్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుండూ (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), యువరాజ్ గోహిల్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ ఏ. పటేల్, నమన్ పుష్పక్, డి. దీపేష్, హేనిల్ పటేల్, కిషన్ కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్, ఆరోన్ జార్జ్

## రోహిత్, విరాట్‌కు గంభీర్ ఆ క్రెడిట్ ఇవ్వలేదు


### మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప విమర్శ



స్వదేశంలో సౌతాఫ్రికాతో భారత్ ఇటీవల వన్డే సిరీస్ నెగ్గడంలో స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించారు. రోహిత్ శర్మ మూడు మ్యాచ్?ల్లో రెండు హాఫ్ సెంచరీలతో మెరిస్తే, విరాట్ ఏకంగా రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ బాది సిరీస్?లో టాప్? స్కోరర్?గా నిలిచాడు. అలాంటిది సిరీస్ విజయం తర్వాత ప్రెస్?కాన్ఫరెన్స్?లో పాల్గొన్న హెడ్?కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఇద్దరి గురించి ప్రస్తావించలేదని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అలాగే గంభీర్ వాళ్లకు దక్కాల్సిన క్రెడిట్ ఇవ్వలేదని ఉతప్ప విమర్శించాడు. "సౌతాఫ్రికా వన్డే సిరీస్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి హెడ్ కోచ్? గౌతమ్ గంభీర్ క్రెడిట్ ఇవ్వడం నేనైతే చూడలేదు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సిరీస్?లో అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. తమ ఫామ్?పై వస్తున్న సందేహాలకు ఈ ప్రదర్శనతో చెక్ పెట్టి అందరి నోళ్లు మూయించారు. అలాగే తాము ఫామ్?లో ఉంటే టీమ్ఇండియాకు ఎంత చేయగలరో అంత చేసి చూపించారు. అలాంటిది గంభీర్ వాళ్ల గురించి మాట్లాడకపోవడం మాత్రం విచిత్రంగా ఉంది" అని ఉతప్ప తన యూట్యూబ్ ఛానెల్?లో పేర్కొన్నాడు. అయితే రోహిత్, విరాట్?కు హెడ్?కోచ్ గంభీర్?తో ఇప్పటికే విభేదాలు ఉన్నాయని ప్రచారం సాగుతున్న వేళ ఉతప్ప వ్యాఖ్యలు పుకార్లకు బలం చేకూరుస్తున్నాయి. 'నిజంగానే సీనియర్లు గంభీర్ పట్టించుకోవడం లేదా?' అన్న సందేహాలు క్రికెట్ అభిమానుల్లో కలుగుతున్నాయి. ఇక గతేడాది టీ20 వరల్డ్?కప్ నెగ్గిన అనంతరమే రో-కో పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ఇచ్చేశారు. అయితే గంభీర్ ఒత్తిడి వల్లే ఈ ఇద్దరూ టెస్టులకు గుడ్? బై చెప్పారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ ఏడాది అక్టోబర్?లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఈ సిరీస్?లో హిట్‌మ్యాన్ 101 సగటుతో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో రోహిత్?కు ఈ సిరీస్?లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. ఇక ఇప్పటిదాకా రోహిత్ శర్మ 279 వన్డేల్లో 271 ఇన్నింగ్స్‌లలో 11,516 పరుగులు చేశాడు. ఇందులో వాటిలో 33 సెంచరీలు, 61 అర్ధ సెంచరీలు ఉన్నాయి.మరోవైపు, విరాట్ భారత్?లో ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సహా 302 పరుగులు సాధించి ఔరా అనిపించాడు. రాంచీలో 135 పరుగులు, రాయ్‌పుర్‌లో 102 పరుగులు, విశాఖపట్నంలో 65 పరుగులు చేశాడు. దీంతో విరాట్?కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఓవరాల్?గా విరాట్ 308 వన్డేల్లో 296 ఇన్నింగ్స్‌ల్లో 14,557 పరుగులు చేశాడు. ఇందులో 53 సెంచరీలు, 76 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.


## భారత ఆటగాళ్లు విదేశాలలో తప్పుడు పనులు చేస్తారు

### జడేజా సతీమణి సంచలన ఆరోపణలు!



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా తన ప్రకటనల కారణంగా తరచుగా వార్తల్లో నిలుస్తుంటారు. గుజరాత్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. కొద్ది రోజుల క్రితమే ఆమె మంత్రివర్గంలో చేరి గుజరాత్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రివాబా చేసిన ఒక ప్రకటనపై సర్వత్రా చర్చ మొదలైంది. రివాబా జడేజా చేసిన ప్రకటన ప్రస్తుతం వైరలవుతోంది. ఈ ప్రకటనలో ఆమె భారత జట్టులోని ఇతర ఆటగాళ్లపై తీవ్రమైన ఆరోపణలు చేశారు.రివాబా జడేజా తన భర్త రవీంద్ర జడేజాను పొగుడుతూనే ఇతర భారత ఆటగాళ్లపై ఈ ఆరోపణలు చేశారు. భారత ఆటగాళ్లు విదేశాలకు వెళ్లినప్పుడు తప్పుడు పనులు చేస్తారని రివాబా జడేజా అభిప్రాయపడ్డారు. ఓ కార్యక్రమంలో వేదికపై మాట్లాడుతూ రివాబా ఇలా వ్యాఖ్యానించారు. "నా భర్త లండన్, దుబాయ్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాలకు ఆడటానికి వెళ్లవలసి వస్తుంది. అయినప్పటికీ ఇప్పటివరకు ఆయన ఎప్పుడూ వ్యసనానికి లోను కాలేదు. ఎందుకంటే ఆయన తన బాధ్యతను అర్థం చేసుకుంటారు." అని అన్నారు.రివాబా జడేజా తన మాటలను కొనసాగిస్తూ, తన భర్తకు అలాంటి తప్పుడు పనులు చేయడానికి ఎటువంటి ఆటంకాలు లేవని కూడా పేర్కొన్నారు. ఆయన కూడా కావాలంటే చేయగలరని, కానీ ఆయన తన బాధ్యతలను బాగా అర్థం చేసుకున్నందున చేయరని స్పష్టం చేశారు. ఐపీఎల్ 2026లో రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడనున్నారు. గత సీజన్‌లో ఆయన చెన్నై సూపర్ కింగ్స్ లో భాగమై ఉన్నారు. అయితే వేలానికి ముందు ఫ్రాంచైజీ ఆయనను రాజస్థాన్‌తో ట్రేడ్ చేసుకుంది. సంజు శాంసన్‌కు బదులుగా రాజస్థాన్‌కు జడేజా, శామ్ కరన్ లభించారు. జడేజా 2008లో రాజస్థాన్ తరపునే ఐపీఎల్‌లో అరంగేట్రం చేశారు. ఇప్పుడు ఆయన మరోసారి ఆ జట్టు తరపున ఆడనున్నారు.

## ఐపీఎల్ వేలంలో తొలిసారి శ్రేయాస్ అయ్యర్..




ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న ఈ వేలంలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసు కోనుంది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తొలిసారిగా వేలంపాటలో పాల్గొననున్నాడు. సాధారణంగా జట్టు యజమానులు, కోచ్‌లు వేలంలో పాల్గొంటారు. కానీ, ఈసారి కెప్టెన్ అయ్యర్ స్వయంగా వేలం టేబుల్ వద్ద కనిపించనున్నాడు.పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఈ వేలానికి దూరంగా ఉండనున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌కు కామెంటేటర్‌గా రికీ పాంటింగ్ వ్యవహరిస్తున్నాడు. ఈ బిజీ షెడ్యూల్ కారణంగా ఆయన అబుదాబికి రాలేకపోతున్నాడు. అందుకే, జట్టు బాధ్యతలను సమన్వయం చేసుకునేందుకు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వేలంలో పాల్గొననున్నాడు. మరోవైపు, శ్రేయాస్ అయ్యర్ ప్రస్తుతం గాయం కారణంగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుండగా క్యాచ్ పట్టే క్రమంలో అతని పక్కటెముకలకు గాయమైంది. దీనికి శస్త్రచికిత్స కూడా జరిగింది. ప్రస్తుతం కోలుకుంటున్న అయ్యర్, జనవరి 2026లో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్ ద్వారా మళ్లీ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఖాళీ సమయం ఉండటం వల్ల ఆయన వేలానికి హాజరవుతున్నాడు.పంజాబ్ కింగ్స్ జట్టు ఇప్పటికే సమతుల్యంగా ఉంది. ఈ మినీ వేలంలో వారు కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్దగా కొనుగోళ్లు లేకపోవడంతో కోచ్ లేకుండానే, కెప్టెన్, ఇతర సిబ్బందితో వేలం ప్రక్రియను పూర్తి చేయాలని పంజాబ్ యాజమాన్యం భావిస్తోంది.గతంలో రిషబ్ పంత్ కూడా ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఇలాగే వేలంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఇప్పుడు అయ్యర్ కూడా అదే బాటలో నడుస్తూ, తన జట్టు కూర్పులో కీలక పాత్ర పోషించనున్నాడు.

# అఖండ-2 నుంచి శివశివ సాంగ్ విడుదల

## నేడు థియేటర్లలలో విడులకు సిద్ధం..

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బోయపాటి

మరికొన్ని గంటల్లో 'అఖండ 2'తో థియేటర్‌లలో సందడి చేసేందుకు బాలకృష్ణ సిద్ధమయ్యారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 12న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులోని 'శివ శివ..' అంటూ సాగే ఎమోషనల్ ఆడియో సాంగ్‌ను విడుదల చేసింది. ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి లిరిక్స్ రాయగా.. కనకవ్వ, శ్రుతి రంజనీ ఆలపించారు. ప్రస్తుతం తెలుగు సినీ ప్రేక్షకులంతా ఏ సినిమా కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'అఖండ 2: తాండవం' చిత్రం డిసెంబర్ 5న విడుదల కావలసి ఉన్నా పలు కారణాల వలన వాయిదా పడింది. ఇక ఎట్టకేలకి డిసెంబర్ 12న రిలీజ్ కానుంది. బాలకృష్ణ- బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ సీక్వెల్‌కు అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయనే చెప్పాలి. విడుదల వాయిదా పడినప్పటికీ సినిమాపై ఉన్న క్రేజ్ మాత్రం రెండింతలు పెరిగింది. తాజాగా తెరుచుకున్న లిమిటెడ్ బుకింగ్స్‌తోనే అఖండ 2 ఏ రేంజ్‌లో ర్యాంపేజ్ చేస్తుందో స్పష్టమైంది. అనకాపల్లి నుంచి అమెరికా వరకు..ఎక్కడ చూసినా బాలయ్య సినిమాకే భారీ డిమాండ్. తెలుగు స్టేట్స్‌లో ఇంకా అన్ని షోలు ఓపెన్ కాకపోయినా, బుక్ మై షోలో లక్షల్లో టికెట్లు అమ్ముడైపోతున్నాయి. ఈ హడావిడి చూస్తుంటే ఆడియెన్స్‌లో ఉన్న మ్యాడ్నెస్ ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. పూర్తి స్థాయి బుకింగ్స్ ఓపెన్ కాకముందే అఖండ 2 భారీ టికెట్ సేల్ సాధించింది. పూర్తి బుకింగ్స్ ఓపెన్ చేయగానే రికార్డు ఓపెనింగ్స్ పక్కానే అని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామాలో సంయుక్తా మీనన్ హీరోయిన్ కాగా, హర్షాలీ మల్హోత్రా, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో నటించారు. థమన్ సంగీతం అందించారు. 14 రీల్స్ ప్లస్ నిర్మించిన ఈ చిత్రం బంపర్ హిట్ కొట్టడం ఖాయమే అంటున్నారు. 'అఖండ' లానే ఈ సీక్వెల్ కూడా థియేటర్లలో ఓ తాండవమే సృష్టించబోతోందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా దర్శకుడు బోయపాటి శ్రీను, సంగీత దర్శకుడు తమన్.. శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నారు. సంబంధిత వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.






# చిన్మయి మార్ఫింగ్ ఫోటోతో ట్రోల్

## గట్టిగా రిప్లై ఇస్తూనే ..పోలీసులకు ఫిర్యాదు

సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దాడులకు సింగర్ చిన్మయి శ్రీపాద మరోసారి గట్టి సమాధానం ఇచ్చారు. మహిళల హక్కులు, భద్రత వంటి అంశాలపై గళమెత్తే చిన్మయి తరచూ ట్రోలింగ్‌కు గురయ్యే విషయం తెలిసిందే. అయితే ప్రతిసారి ధైర్యంగా స్పందిస్తూ, ట్రోలర్లను ఎదుర్కొనే తీరుతో ఆమె పలుమార్లు ప్రశంసలు పొందారు. తాజాగా ఆమెపై మార్ఫింగ్ ఫోటోలతో దాడి చేసిన వ్యక్తులపై చిన్మయి ఘాటుగా స్పందించి వీడియోను షేర్ చేశారు. చిన్మయి తన మార్ఫింగ్ చేసిన ఫోటోను, దాన్ని షేర్ చేసిన అకౌంట్ స్క్రీన్‌షాట్‌ను పోస్ట్ చేస్తూ, వెంటనే పోలీసులకు కంప్లయింట్ చేసినట్లు తెలిపారు. గత 8-10 వారాలుగా కొంతమంది డబ్బులు తీసుకుని తనను, తన కుటుంబాన్ని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని వీడియోలో పేర్కొన్నారు. ఈరోజు నాకు మార్ఫ్ చేసిన ఫోటో పంపించారు. వెంటనే పోలీసులకు ట్యాగ్ చేశాను. చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో ముఖ్యం కాదు. కానీ ఇలాంటి వ్యక్తులు అమ్మాయిలను, వారి కుటుంబాలను వేధించకుండా ఉండేందుకు ఈ వీడియో చేస్తున్నాను' అని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ రిలీజ్ సమయంలో చిన్మయి, ఆమె భర్త రాహుల్ రవీంద్రన్‌పై నెటిజన్లు తీవ్ర విమర్శలు, అసభ్య కామెంట్లు చేశారు. రాహుల్ ..మంగళసూత్రం గురించి మాట్లాడిన పాత వీడియోను బయటకు తీసి, దారుణమైన పదజాలంతో దూషించారు. ఈ సందర్భంలో చిన్మయి మహిళల భద్రతపై వ్యాఖ్యానించడంతో మరింతగా ట్రోలింగ్ జరిగింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఎక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇప్పుడు షేర్ చేసిన తాజా వీడియోలో కూడా చిన్మయి కొంతమంది నెటిజన్ల పేర్లు ప్రస్తావిస్తూ, 'పుట్టిన పిల్లలు చనిపోవాలని కోరుకునే ఇటువంటి అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చి పెళ్లి చేయాలా?' అంటూ ప్రశ్నించారు. మార్ఫింగ్ ఫోటోలు వచ్చినప్పుడు భయపడకుండా, వెంటనే తమ కుటుంబ సభ్యులకు చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు. చిన్మయి షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## ప్రగ్యా హాట్ ట్రీట్

ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రీఫ్రెష్ చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

# ఓటిటిలోకి వచ్చేసిన '12ఏ రైల్వే కాలనీ'

అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' సినిమా నవంబర్ 21న థియేటర్లలో విడుదలై పెద్దగా ఆడియన్స్‌ను ఆకట్టుకోలేకపోయింది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్న నరేష్ ఈ సినిమా ద్వారా విభిన్నమైన ప్రయోగం చేశాడు. నాని కసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించగా, కథను ప్రముఖ రచయిత, దర్శకుడు పొలిమేర అందించారు. టీజర్, ట్రైలర్ విడుదలైనప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అల్లరి నరేష్ కామెడీ హీరో ఇమేజ్ నుంచి బయటకు వచ్చి సీరియస్ హారర్ జానర్‌లో అడుగుపెడుతుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే సినిమా రిలీజ్ అయిన తర్వాత మాత్రం మిశ్రమ స్పందన వచ్చింది. కథనం రొటీన్‌గా ఉందని, హారర్ ఎలిమెంట్స్ కూడా పెద్దగా కనెక్ట్ కాలేదని ప్రేక్షకులు పేర్కొన్నారు. దీంతో చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపడంలో విఫలమైంది. బాక్సాఫీస్ కలెక్షన్లు ఆశించిన స్థాయికి చేరకపోవడంతో మేకర్స్ పెద్దగా గ్యాప్ లేకుండా ఈ సినిమాను ఓటిటీలోకి తీసుకువచ్చారు. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమాకు ఓటిటీ హక్కులు దక్కించుకుంది.



## నాలుగు పతకాలతో గట్టి సమాధానం



టాలీవుడ్‌లో తల్లి, అత్త, అక్క, వదిన వంటి అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి ప్రగతి మరోసారి తన ప్రతిభతో, పట్టుదలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కరోనా తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా మారిన ప్రగతి, రీల్స్ ద్వారా, స్టెప్పులతో, పబ్లిక్ అప్పియరెన్స్‌లతో పెద్ద ఎత్తున పాపులారిటీ దక్కించుకుంటుంది. అయితే సోషల్ మీడియా సంచలనంగా మారిన ఈ నటి, తన వ్యక్తిగత జీవితం లో మాత్రం అసలు సిసలైన నిలుస్తోంది. కరోనా సమయంలో జిమ్ వర్కౌట్స్‌తో మొదలైన ప్రయాణం, నేడు ఆసియా లెవెల్ పతకాల వరకూ తీసుకెళ్తుందని ఎవరూ ఊహించలేదు. పవర్ లిఫ్టింగ్‌పై ఘనమైన పట్టు సాధించిన ప్రగతి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు గెలుచుకుంటూ 50 ఏళ్ల వయసులో కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. తాజాగా టర్కీలో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో పాల్గొన్న ఆమె, నాలుగు పతకాలు సాధించి అందరు తలెత్తుకునేలా చేసింది. ఈ అద్భుత గెలుపుతో సోషల్ మీడియాలో ప్రగతి పేరు మారుమోగుతుండగా, సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు అందరూ వరుసగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గతంలో ప్రగతి జిమ్‌లో పెట్టిన ఫోటోలపై కొందరు నెటిజన్లు నెగటివ్ కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. జిమ్ డ్రెస్సింగ్‌పై, వయసుపై, వర్కౌట్‌పై వదిలిన టాక్సిక్ కామెంట్లకు ఆ సమయంలో ప్రగతి మౌనంగా ఉన్నప్పటికీ, తాజాగా త్రీ రోజెస్ సీజన్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె, ట్రోలర్స్‌కు ఘాటు సమాధానం ఇచ్చింది. కానీ ట్రోలర్స్‌కి నేను సాధించిన ఈ పతకాలే అసలైన సమాధానం.'అంతేకాక, తన విజయాన్ని ఇండస్ట్రీకి చెందిన అందరు మహిళలకు అంకితం చేస్తున్నాను అని తెలిపింది. ఆమె మాటలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**